క్లుప్తంగా

బోదకాలు ప్రాణాంతకం కాదు



మాట్లాడుతున్న తిరుపతి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీహరి

రామచంద్రాపురం: బోదకాలు ప్రాణాంతక వ్యాధి కాదని తిరుపతి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీహరి తెలిపారు. కమ్మపల్లి పీహెచ్‌సీలో గురువారం బోదకాలు నిర్మూలనపై అవగాహన కల్పించారు. బోదకాలు వ్యాధిగ్రస్తులకు వ్యక్తిగత శుభ్రత గురించి వివరించి కిట్లు పంపిణీ చేశారు. పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ మహేంద్రరెడ్డి, ఎంపీటీసీ రాజేష్, వైద్యాధికారి హేమలత, మలేరియా అధికారి శ్రీనివాసులు, రూప్‌కుమార్ పాల్గొన్నారు.

అర్చక శిక్షకుల శోభాయాత్ర

తిరుపతి తుడా: టీటీడీ హిందూ ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ అర్చక శిక్షకులు గురువారం టీటీడీ పరిపాలన భవనం నుంచి కోదండరామ స్వామి ఆలయం వరకు శోభాయాత్ర నిర్వహించారు. జేఈవో సదా భార్గవి ఆదేశాల మేరకు దాదాపు 60 మంది అర్చక శిక్షకులు ఇందులో పాల్గొన్నారు. కార్యక్రమంలో డీపీపీ కార్యదర్శి సూరం శ్రీనివాసులు, అర్చక శిక్షణ కోఆర్డినేటర్ హేమంత్ కుమార్, అమరావతి తదితరులు పాల్గొన్నారు.

గంగమ్మకు 140 గ్రాముల బంగారం వితరణ



బంగారు వితరణ చేస్తున్న ఆర్యవైశ్య సంఘం నేతలు

తిరుపతి కల్చరల్: తాతయ్యగుంట గంగమ్మ గర్భాలయం విమాన గోపురం కలశానికి బంగారు తాపడం నిమిత్తం తిరుపతి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దిండుకుర్తి నరసింహులు ఆధ్వర్యంలో 140 గ్రాముల బంగారం వితరణ చేశారు. ఈ బంగారాన్ని దాతలు గురువారం ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. మహా కుంభాభిషేకం నేపథ్యంలో ఏర్పాటు చేసిన యాగశాల హోమగుండానికి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి, మేయర్ డాక్టర్ శిరీష పూజలు చేశారు. మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కమిషనర్ డి.హరిత, ఆలయ చైర్మన్ కట్టా గోపియాదవ్, ఈవో ఎం.మునిక్రిష్ణయ్య పాల్గొన్నారు.

టీటీడీలో ఎస్మా పొడిగింపు

తిరుమల: టీటీడీలో ఆరు నెలల పాటు ఎస్మా చట్టాన్ని పొడిగిస్తూ రాష్ట్ర దేవదాయశాఖ కార్యదర్శి సత్యనారాయణ గురువారం ఉత్తర్వులు జారీచేశారు. టీటీడీలోని అన్ని విభాగాల్లో సమ్మెలు, ధర్నాలు చేపడితే ఈ చట్టం అమలు చేయనున్నారు. మే 24 నుంచి 23 నవంబర్ వరకు కొనసాగుతుందన్నారు.

వివక్ష చూపొద్దు

తిరుపతి అర్బన్: విభిన్న ప్రతిభావంతులపై వివక్ష చూపొద్దని డీఆర్వో శ్రీనివాసరావు తెలిపారు. ఆయన గురువారం కలెక్టరేట్‌లో విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ సభ్యులతో సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ వైకల్యం గల వారు హక్కులను పొందేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సహాయ సంచాలకులు, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ శ్రీనివాస్, సూపరింటెండెంట్ వినోద్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య పరీక్షలు.. గొప్ప కార్యక్రమం

- చంద్రగిరి నియోజకవర్గ ప్రజలకు వరం
- దేశంలో ఎక్కడాలేని విధంగా మెడికల్ క్యాంప్



వైద్య పరీక్షల కోసం వచ్చిన వారిని ఆప్యాయంగా పలుకరిస్తున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి

పాకాల: దేశంలో ఎక్కడా లేనివిధంగా చంద్రగిరి నియోజవర్గ వ్యాప్తంగా 5 లక్షల మందికి ఉచితంగా 43 రకాల వైద్య పరీక్షలు అందించే మెగా మెడికల్ క్యాంప్‌నకు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి శ్రీకారం చుట్టడం గొప్ప కార్యక్రమమని పలువురు తెలిపారు. పాకాలలో గురువారం జరిగిన కార్యక్రమంలో పాల్గొని అనేక మంది వైద్య పరీక్షలు చేసుకున్నారు. ప్రజలకు కష్టం వచ్చిన ప్రతిసారీ ఇంటికి పెద్ద కొడుకుగా నేనున్నానంటూ తన సొంత నిధులతో ఖర్చుకు వెనుకాడకుండా చెవిరెడ్డి కాపాడుకోవడంపై ఆనందం వ్యక్తం చేశారు. వైద్య పరీక్షల నిమిత్తం మెడికల్ క్యాంప్‌నకు వచ్చే వారు ఆకలితో అలమటించకుండా అల్పాహారం ఏర్పాటుచేసినట్టు పేర్కొన్నారు. చెవిరెడ్డికి రుణపడి ఉంటామని తెలిపారు.

ఎమ్మెల్యేకు రుణపడి ఉంటాం



నేను 43 రకాల వైద్య పరీక్షలకు రక్తం శ్యాంపుల్స్ ఇచ్చాను. ఇలాంటి వైద్య పరీక్షలు చేయించుకోవాలంటే వేలల్లో ఖర్చు అవుతుంది. మన ఇంటి ముందు ఉచితంగా పరీక్షలు చేయడం సంతోషకరం. ఇది చాలా గొప్ప కార్యక్రమం. ఎమ్మెల్యేకి రుణపడి ఉంటాం.

– డి.హేమగంగ, యల్లంపల్లి, దామలచెరువు పంచాయతీ

ప్రజలకు వరం



ఈ కాలంలో ఇన్ని రకాల వైద్య పరీక్షలు ఫ్రీగా ఎవరు చేస్తారు. ప్రజలపై అభిమానం, ప్రేమ, కలిగి వ్యక్తి తప్ప. నేను ఈసీజీ తీసుకున్నాను. అన్ని రకాల వైద్య పరీక్షలకు రక్త నమూనాలు ఇచ్చాను. నా జీవితంలో ఇలాంటి గొప్ప కార్యక్రమాన్ని చూడలేదు. ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు.

–డి.పద్మ, దామలచెరువు గేట్, పాకాల మండలం

టీటీడీ ఉద్యోగుల సంక్షేమానికి కృషి



ఫంక్షన్ హాలును ప్రారంభిస్తున్న టీటీడీ చైర్మన్, ఈఓ

తిరుపతి తుడా: ఉద్యోగుల సంక్షేమానికి టీటీడీ ప్రత్యేక కృషి చేస్తోందని చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి తెలిపారు. తిరుపతిలోని వినాయకనగర్ టీటీడీ క్వార్టర్స్‌లో రూ.1.4 కోట్లతో నిర్మించిన ఫంక్షన్ హాల్‌ను గురువారం ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల ఇంటిస్థలాల కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు 300 ఎకరాల భూమి సేకరించామన్నారు. భూమిని అభివృద్ధి చేసి ఉద్యోగులకు ఇంటి స్థలాలు ఇచ్చే ప్రక్రియ వేగవంతంగా జరుగుతోందన్నారు. ఉద్యోగులకు ఈహెచ్‌ఎస్ అమలు చేస్తున్నామన్నారు.

పారిశుధ్య కార్మికుల సమ్మె సరికాదు

భక్తులకు ఇబ్బంది కలిగించేలా సులభ్ పారిశుధ్య కార్మికులు సమ్మెకు దిగడం సరైంది కాదని టీటీడీ చైర్మన్ అభిప్రాయపడ్డారు. ముందస్తు నోటీసు లేకుండా తీసుకున్న ఈ నిర్ణయంపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భక్తులకు ఇబ్బంది కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. ఇదే సందర్భంలో కార్మికుల బెదిరింపులను టీటీడీ లెక్కచేయదనే విషయం గుర్తించాలన్నారు. భక్తులను మోసగిస్తున్న ఫేక్ వెబ్‌సైట్లపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో టీటీడీ ఈవో ధర్మారెడ్డి, బోర్డు సభ్యులు పోకల అశోక్‌కుమార్, జేఈఓలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సీఈ నాగేశ్వరరావు, ఎస్ఈ వెంకటేశ్వర్లు, ఎస్టేట్ ఓఎస్డీ మల్లికార్జున, డిప్యూటీ ఈవో స్నేహలత పాల్గొన్నారు.

పల్లె పల్లెలోనూ అపూర్వ ఆదరణ



పిల్లలను పలుకరిస్తున్న మోహిత్‌రెడ్డి

భాకరాపేట: వైఎస్సార్ సీపీ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి చేపట్టిన గడప గడపకూ మహా పాదయాత్రకు పల్లె పల్లెలోనూ అపూర్వ ఆదరణ లభిస్తోంది. ఆయన గురువారం చిన్నగొట్టిగల్లు మండలం దేవరకొండ, చిట్టేచెర్ల పంచాయతీల్లో ఇంటింటికీ వెళ్లి వారు పొందిన ప్రభుత్వ పథకాలు, లబ్ధిని వివరించారు. వారి సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఆయన పాదయాత్ర రాత్రి 10 గంటల వరకు సాగింది. ఆయన మాట్లాడుతూ దేవరకొండ పంచాయతీలో రూ.3.21 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. చిట్టేచెర్ల పంచాయతీ రూ.5.70 కోట్లతో పనులకు శ్రీకారం చుట్టామన్నారు. కార్యక్రమంలో సర్పంచులు విజయ్‌కుమార్, నాగచెంగమనాయుడు, డివిజన్ పార్టీ అధ్యక్షుడు గురుశంకర్, సచివాలయం కన్వీనర్ సుధాకర్, చంటి, ప్రసాద్, శివకుమార్, చెవిరెడ్డి రఘునాథరెడ్డి, సుభాస్కర్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డి, వెంకట్రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బడిఈడు పిల్లలు బడిలో ఉండాలి

తిరుపతి అర్బన్: బడిఈడు పిల్లలు బడిలో ఉండేలా అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ కే.వెంకటరమణారెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ వేసవి సెలవుల్లో విద్యార్థుల వసతులు కల్పించాలన్నారు. ఐదేళ్ల పిల్లల ఆధార్ నమోదును వేగవంతం చేయాలన్నారు. బడిబయట పిల్లలను గుర్తించి వారికి బ్రిడ్జ్ కోర్సు అందించి వచ్చే విద్యా సంవత్సరంలో రెగ్యులర్ పాఠశాలల్లో చేర్చాలని తెలిపారు. స్పందన అర్జీలు సకాలంలో పరిష్కరించాలని చెప్పారు. సీపీఓ అశోక్ కుమార్‌రెడ్డి, డీఈఓ శేఖర్, బీసీ సంక్షేమశాఖ అధికారి భాస్కర్‌రెడ్డి, పీడీ ఐసీడీఎస్ జయలక్ష్మి, జీఎస్‌డబ్ల్యూఎస్ కో–ఆర్డినేటర్ జగదీష్, జిల్లా సామాజిక ప్రవర్తనా మార్పు కో–ఆర్డినేటర్ కిషోర్ పాల్గొన్నారు.

కుక్కల నియంత్రణకు చర్యలు

తిరుపతి తుడా: తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వీధి కుక్కల నియంత్రణపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కమిషనర్ డి.హరిత ఆదేశించారు. ఆమె గురువారం డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డితో కలిసి అధికారులతో సమావేశమయ్యారు. అంతకుముందు తూకివాకం గ్రీన్ సిటీలోని కుక్కల జనన నియంత్రణ సంరక్షణ కేంద్రాన్ని పరిశీలించారు. కమిషనర్ మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ, సుప్రీం కోర్టు మార్గదర్శకాల ప్రకారం వీధి కుక్కలకు జనన నియంత్రణ ఆపరేషన్లు చేయాలని, రాబీస్ టీకాలు వేయించాలని సూచించారు. అనంతరం హెల్త్ ఆఫీసర్ హరికృష్ణ, అనిమల్ కేర్ ల్యాండ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్రీకాంత్‌తో సమీక్షించారు. కార్పొరేటర్ రామస్వామి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

వైద్య వృత్తి ఉత్తమమైనది

తిరుపతి తుడా: వైద్య వృత్తి పవిత్రమైనదని, ప్రజాసేవకు అంకితమవ్వాలని నగర మేయర్ డాక్టర్ శిరీష తెలిపారు. ఎస్వీ వైద్య కళాశాల హాస్టల్ డేను గురువారం రాత్రి ఘనంగా నిర్వహించారు. మేయర్ మాట్లాడుతూ వైద్య వృత్తిలోకి ప్రవేశించిన వారు సమాజ శ్రేయస్సు కోసం పనిచేయాలన్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఎస్వీ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ చంద్రశేఖరన్, నాగేశ్వరరావు, వైద్యులు వెంకటేశ్వరులు, వసుంధరా దేవి, మాధవీలత, సుబ్బారావు, రామ్మోహన్ పాల్గొన్నారు.

విద్యుత్ దీపాల ఏర్పాటు పనుల పరిశీలన

తిరుపతి తుడా: తిరుపతి నగరంలోని పరమాచార్య చంద్రశేఖరేంద్ర సరస్వతి మహాస్వామి మార్గం, తొండమాన్ చక్రవర్తి మార్గం మాస్టర్ ప్లాన్ రోడ్లలో విద్యుత్ దీపాల ఏర్పాట్లను డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి గురువారం పరిశీలించారు. కార్పొరేటర్ ఉమా, డీఈ విజయకుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

4న నృసింహ జయంతి

తిరుమల: తిరుమల శ్రీవారి ఆలయంలో మే 4న నృసింహ జయంతి జరగనుంది. ఏటా వైశాఖ మాసం స్వాతి నక్షత్రంలో నృసింహ జయంతిని నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ సందర్భంగా తిరుమల వసంత మండపంలో మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు శ్రీయోగ నరసింహస్వామికి పూజలు నిర్వహిస్తారు. కార్యక్రమాన్ని ఎస్వీబీసీ ప్రత్యక్ష ప్రసారం చేయనుంది.

ఏపీఎంఎఫ్ తిరుపతి జిల్లా కమిటీ

తిరుపతి కల్చరల్: ఏపీ మీడియా ఫెడరేషన్ మహాసభలో తిరుపతి జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.ఢిల్లీబాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా అధ్యక్షుడిగా కోలా లక్ష్మీపతి, ఉపాధ్యక్షులుగా జి.అశోక్, ఓ.వెంకటేశ్వర్లు, కార్యదర్శిగా టి.మురళీరెడ్డి, సహాయ కార్యదర్శులుగా ఎస్.బాలసుబ్రమణ్యం, కె.హనుమంత్‌రెడ్డి, కోశాధికారిగా పి.యాసిన్, 11 మంది సభ్యులను ఎంపిక చేశారు.

ఉపాధిలో రూ.19,635 రికవరీ

రామచంద్రాపురం: ఉపాధిహామీ సామాజిక తనిఖీ బహిరంగ సభలో రూ.19,635 రికవరీ చేశారు. మండలంలో 2021–2022లో చేపట్టిన పనులపై మార్చి 8 నుంచి 18 వరకు సామాజిక తనిఖీ చేశారు. గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో బహిరంగ సభ నిర్వహించారు. పీడీ శ్రీనివాస ప్రసాద్ మాట్లాడుతూ గత ఏడాది చేపట్టిన పనులకు రూ.10.43 కోట్లు ఖర్చు చేసినట్టు తెలిపారు. ఇందులో రూ.19,635 అవినీతి జరిగినట్టు గుర్తించి రికవరీ చేసినట్టు పేర్కొన్నారు.

గొలుసు అపహరణ

పాకాల: గుర్తు తెలియని దొంగలు మహిళ మెడలో గొలుసు అపహరించిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పెనుమూరు మండలానికి చెందిన ఉష పాకాల మండలం దామలచెరువుకు వచ్చి తిరుగు ప్రయాణమైంది. నేంద్రగుంట నుంచి పెనుమూరు వైపు తన టీవీఎస్ఎల్‌లో వెళుతుండగా ఇద్దరు యువకులు ఆమెను అడ్డగించి మెడలోని గొలుసును లాక్కుని పారిపోయారు. ఆమె పాకాల పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ముగిసిన బాలాలయ సంప్రోక్షణ

చంద్రగిరి(తిరుపతి రూరల్): చంద్రగిరి మండలం కందులవారిపల్లిలోని శ్రీశేషాచల లింగేశ్వర స్వామి ఆలయంలో బాలాలయ సంప్రోక్షణ గురువారం పూర్ణాహుతితో శాస్త్రోక్తంగా ముగిసింది. ఉదయం గణపతి పూజ, పుణ్యాహవచనం, యాగశాల పూజ, పూర్ణాహుతి, సంప్రోక్షణ నిర్వహించారు.

భగీరథుడు ఆదర్శప్రాయుడు

తిరుపతి అర్బన్: భగీరథుడు ఆదర్శప్రాయుడని కలెక్టర్ కే.వెంకటరమణారెడ్డి తెలిపారు. ఆయన స్ఫూర్తితో సంక్షేమ పథకాలను ప్రజలందరికీ అందజేయాలని వెల్లడించారు. కలెక్టరేట్‌లో గురువారం భగీరథ మహర్షి జయంతిని జరుపుకున్నారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డీఆర్వో శ్రీనివాసరావు, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ సాధికార అధికారి భాస్కర్ రెడ్డి, జిల్లా సాంఘిక సంక్షేమ సాధికార అధికారి చెన్నయ్య, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి బాలకొండయ్య పాల్గొన్నారు.

మాస్టర్ ప్లాన్ రోడ్డుతో గంగమ్మ గుడి వీధికి కొత్త శోభ





పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే భూమన, మేయర్ శిరీష, ఎమ్మెల్యేను సత్కరిస్తున్న దేవదానం

తిరుపతి తుడా: ఇరుకు రోడ్లతో తీవ్ర అవస్థలు పడ్డ తిరుపతి వాసులు మాస్టర్ రోడ్లతో ఉపశమనం పొందుతున్నారని ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి అన్నారు. ఆయన గురువారం మేయర్ శిరీష, కమిషనర్ హరితతో కలిసి గంగమ్మ గుడి మాస్టర్ ప్లాన్ రోడ్డు పనులను పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ మాస్టర్ ప్లాన్ రోడ్డు అభివృద్ధితో గంగమ్మ గుడి వీధికి కొత్త శోభ వచ్చిందన్నారు. గతంలో రెండు వాహనాలు ఎదురుపడితే ట్రాఫిక్ స్తంభించిపోయేదన్నారు. గంగమ్మ ఆలయ రోడ్డులోని కొన్ని ప్రాంతాల్లో ఆక్రమణలతో 15 అడుగులకు కుచించుకుపోయిందన్నారు. అభివృద్ధిని చూసి ఓర్వలేని కొన్ని దుష్టశక్తులు అనవసర ఆరోపణలు చేస్తున్నట్టు విమర్శించారు. అదనపు కమిషనర్ సునీత, డీఈ దేవిక, నరేంద్ర, గంగమ్మ గుడి చైర్మన్ కట్టా గోపి యాదవ్, నాయకులు దొడ్డారెడ్డి సిద్దారెడ్డి, రుద్రరాజు శ్రీదేవి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే భూమనను కలిసిన దేవదానం

తిరుపతి మంగళం : వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ నెల్లూరు, వైఎస్సార్ కడప, తిరుపతి జిల్లాల ఇన్‌చార్జ్‌గా నియమితులైన తిరుపతికి చెందిన మాజీ ఏఎస్పీ ఎస్పి. దేవదానం గురువారం ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి, డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. తనకు ఉన్నత పదవిని కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. జీవితాంతం రుణపడి ఉంటామన్నారు.

శెట్టిపల్లి భూ లబ్ధిదారుల కల సాకారం



శెట్టిపల్లి భూముల మ్యాప్‌ను పరిశీలిస్తున్న డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి

తిరుపతి మంగళం: శెట్టిపల్లి భూముల్లో ప్లాట్లు కొనుగోలు చేసిన వారి పదిహేనేళ్ల కల నెరవేర్చడానికి తిరుపతి డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి శ్రీకారం చుట్టారు. గత టీడీపీ ప్రభుత్వం ల్యాండ్ పూలింగ్ పేరుతో శెట్టిపల్లి రైతులు, ఇళ్ల స్థలాల కొనుగోలుదారుల భూములు రిజిస్ట్రేషన్లు కాకుండా ఆపివేసింది. దీంతో 15 ఏళ్లుగా రైతులు, లబ్ధిదారులు క్రయవిక్రయాలు జరుపుకోలేక, కుటుంబ సమస్యలు పరిష్కరించుకోలేక నానా అవస్థలు పడ్డారు. ఈ క్రమంలో గురువారం భూమన అభినయ్‌రెడ్డి, అర్బన్ తహసీల్దార్ వెంకటరమణ, డిప్యూటీ తహశీల్దార్ అశోక్‌రెడ్డి, తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వ రెడ్డి శెట్టిపల్లి భూములను పరిశీలించారు. డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి మాట్లాడుతూ తాము టీడీపీ ప్రభుత్వంలా మాటలు చెప్పి తప్పుకునే తత్వం కాదన్నారు. శెట్టిపల్లి భూముల కొనుగోలుదారులు, రైతులకు న్యాయం చేస్తామని పేర్కొన్నారు. 635 ఎకరాల శెట్టిపల్లె భూముల్లో 80 శాతం వరకు ఎలాంటి సమస్యలు, కోర్టు కేసులు లేవని తెలిపారు. వాటిలో అభివృద్ధి పనులను నగరపాలక సంస్థకు అప్పజెప్పామన్నారు. మొదట 80 శాతం భూములను లబ్ధిదారులకు అప్పజెప్పే పనులు ప్రారంభించనున్నట్టు వివరించారు. రూ.2 కోట్లతో లేఅవుట్లను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసిందన్నారు. మరో రూ.కోటి అదనంగా కేటాయించి సత్వరమే పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో రుయా ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ బండ్ల చంద్రశేఖర్‌రాయల్, శెట్టిపల్లి డివిజన్ అధ్యక్షుడు బత్తిన బాబు, ఇళ్ల స్థలాల కమిటీ సభ్యులు రాధాకృష్ణ, కృష్ణ, సుబ్రహ్మణ్యం, నాగరాజు పాల్గొన్నారు.

రైతు కష్టాన్ని గుర్తించింది చెవిరెడ్డి కుటుంబమే



భోజనాన్ని వడ్డిస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు

భాకరాపేట: పంటను అమ్ముకోవడానికి వచ్చిన రైతులకు పట్టెడు అన్నం పెడుతున్నది చెవిరెడ్డి కుటుంబమేనని భాకరాపేట సర్పంచ్ భూపాల్ అన్నారు. భాకరాపేట వారపు సంతలో గురువారం భోజనం పెట్టారు. కార్యక్రమంలో మండల కో–ఆప్షన్ సభ్యుడు అన్వర్‌బాషా, డివిజన్ అధ్యక్షుడు గురుశంకర్, వైస్ ఎంపీపీ సునీతదాము పాల్గొన్నారు.

విలీన ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



మంత్రి బొత్సకు వినతి పత్రం అందజేస్తున్న నేతలు

తిరుపతి కల్చరల్: ఎయిడెడ్ నుంచి ప్రభుత్వంలోకి విలీనమైన ఇంటర్మీడియట్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వ జూనియర్ కళాశాలల ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు నాదెండ్ల శ్రీమన్నారాయణ, ప్రధాన కార్యదర్శి జలగం రామాంజులు కోరారు. వారు గురువారం విజయవాడలో విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణకు వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన మంత్రి పరిశీలించి చర్యలు చేపడతామన్నారు. రాష్ట్ర నేతలు సుధాకర్, ఎస్.కొండారెడ్డి, సభ్యులు నారాయణ రెడ్డి, బాలచంద్రుడు పాల్గొన్నారు.

ముస్లింల ద్రోహి చంద్రబాబు



మాట్లాడుతున్న సయ్యద్ షఫీ అహ్మద్ ఖాదరీ

తిరుపతి కల్చరల్: మోదీని ఉత్తమ నేతగా పొగడ్తలతో ముంచెత్తడం ద్వారా చంద్రబాబు ముస్లింల ద్రోహిగా నిలిచారని ప్రభుత్వ ఖాజీ సయ్యద్ షఫీ అహ్మద్ ఖాదరీ, ఈద్గా కమిటీ అధ్యక్షుడు ఎస్.ఖాదర్‌బాషా ధ్వజమెత్తారు. వారు గురువారం ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ముస్లింలపై వివక్ష చూపుతోందన్నారు. తెలంగాణలో తాము అధికారంలోకి వస్తే ముస్లిం రిజర్వేషన్లు తీసేస్తామని కేంద్ర హోమ్ మంత్రి అమిత్‌షా ఇటీవల ప్రకటించారని తెలిపారు. బీజేపీ పాలిత కర్ణాటకలో ముస్లిం రిజర్వేషన్లు తీసేశారని గుర్తు చేశారు. చంద్రబాబు తన 14 ఏళ్ల పరిపాలనలో ముస్లింల సంక్షేమాన్ని విస్మరించారని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో యావత్ ముస్లింలు తమ ఓటుతో గుణపాఠం చెప్పక తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో ముస్లిం నేతలు మహ్మద్ రఫీ, ఎస్.సులేమాన్, కలాం పాల్గొన్నారు.

ఐఎస్‌టీఈతో సాంకేతిక నైపుణ్యం

చంద్రగిరి(తిరుపతి రూరల్): ఇండియన్ సొసైటీ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్(ఐఎస్‌టీఈ)లో సభ్యులుగా చేరడం ద్వారా సాంకేతిక నైపుణ్యాలు మెరుగుపరుచుకోవచ్చని ఆ సంస్థ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుడు శివప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. చంద్రగిరిలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో గురువారం ఈసీఈ, ఈఈఈ విద్యార్థులు ఐఎస్‌టీఈ సభ్యులుగా నమోదు చేసుకునే కార్యక్రమాన్ని ప్రారంభించారు. సభ్యులకు గుర్తింపు కార్డులు అందించారు. ఐఎస్‌టీఈ స్టూడెంట్ చాప్టర్‌ను అధ్యయనం చేయడం వల్ల సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకోవడమే కాకుండా ఉజ్వల భవిష్యత్తుకు మార్గదర్శిగా నిలుస్తోందన్నారు. ప్రిన్సిపాల్ సుకుమార్, ఫణికుమార్, భక్తవత్సలం పాల్గొన్నారు.

శ్రీవారి సేవలో ప్రముఖులు

తిరుమల: శ్రీవారిని గురువారం ఎంపీ మార్గాని భరత్, ఇస్రో మాజీ సైంటిస్ట్ నంబి నారాయణ దర్శించుకున్నారు. వీరికి ఆలయ అధికారులు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. శ్రీవారి దర్శనం అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో పండితులు వేద ఆశీర్వచనం అందించగా అధికారులు లడ్డూ ప్రసాదాలతో సత్కరించారు.

ఇంటర్ ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ

ఇంటర్ ఫలితాల్లో పలు విద్యాసంస్థల పిల్లలు ప్రతిభ చూపారు. మంచి మార్కులు సాధించడంతో ఆయా సంస్థల చైర్మన్లు, డైరెక్టర్లు, ప్రిన్స్‌పాళ్లు వారిని అభినందించారు.

–తిరుపతి ఎడ్యుకేషన్



విద్యార్థులతో సీకాం డైరెక్టర్లు, ప్రతినిధులు



విద్యార్థులతో ఎమరాల్డ్స్ డైరెక్టర్లు తదితరులు



పి.సానియా ఖానమ్, రష్మిక, వి.వైష్ణవి, మృదుల, సి.ఆశ్రిత, ఎం.సుప్రజ, డి.లిఖిత

సీకాంలో..

ఇంటర్‌లో తమ విద్యార్థులు ప్రతిభ చూపారని తిరుపతిలోని సీకాం విద్యాసంస్థల విద్యాసంస్థల చైర్మన్ టి.సురేంద్రనాథరెడ్డి, డైరెక్టర్లు తేజస్వరూప్, ప్రణీత్ స్వరూప్ తెలిపారు. జూనియర్ ఇంటర్ ఎంఈసీలో కె.హర్షద్‌పర్వీజ్ 489, ఎంపీసీలో ఎస్.షాహిమ 455, బైపీసీలో ఎస్.ధరణి 408, సీఈసీలో ఈ.భార్గవ్‌శ్రీ 470, సీనియర్ ఇంటర్ ఎంఈసీలో బి.హేమంత్ కుమార్ 956, సీఈసీలో ఏ.దిల్లి 948, బైపీసీలో టి.భవాని 921 మార్కులు సాధించారని పేర్కొన్నారు. వారిని అభినందించారు.

ఎమరాల్డ్స్‌లో..

ఇంటర్‌లో తమ విద్యార్థులు మంచి మార్కులు సాధించారని తిరుపతిలోని ఎమరాల్డ్స్ విద్యాసంస్థల ఈ.గిరిధర్‌రెడ్డి, కె.విశ్వనాథరెడ్డి తెలిపారు. సీనియర్ ఇంటర్ ఎంఈసీలో సి.తరుణ్‌కుమార్ 976, జె.శిరి, ఎం.లావణ్య 973 మార్కులు, సీఈసీలో ఎం.ప్రజన 966 మార్కులు సాధించారు. జూనియర్ ఇంటర్ ఎంఈసీలో ఎం.రాధిక 485, సీఈసీలో ఆర్.కుషి 486 మార్కులు సాధించారు. వారిని అభినందించారు.

కృష్ణారెడ్డి శ్రీచైతన్యలో..

ఇంటర్‌లో తిరుపతిలోని కృష్ణారెడ్డి శ్రీచైతన్య అకాడమీ విద్యార్థులు ప్రతిభ చాటారు. జూనియర్ బైపీసీలో పి.సానియా ఖానమ్ 433, బి.రోషిత 432, ఆర్.కౌశిక, ఆర్.వజ్ర 431, జూనియర్ ఎంపీసీలో రష్మిక 464, సి.పవిత్ర, కె.మనోజ్‌కుమార్ 462, సీనియర్ ఇంటర్‌లో వి.వైష్ణవి 988, మృదుల 986, హేమిక 984 మార్కులు సాధించారు. వారిని విద్యాసంస్థల చైర్మన్ బీవీ.కృష్ణారెడ్డి అభినందించారు.

ఎస్ఆర్ డిఫెన్స్ అకాడమీలో..

ఇంటర్ ఫలితాల్లో ఎస్ఆర్ డిఫెన్స్ అకాడమీ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీలో ఎస్.రాజేశ్వర్‌రెడ్డి 462, సీహెచ్.ఉదయ్ కిరణ్ 401, సీనియర్ ఇంటర్ ఎంపీసీలో ఎస్.హీరాలాల్ 978, సి.హరి 955, పి.కౌశిక్ 925, వి.వెంకటేష్ 919 మార్కులు సాధించినట్లు ఆ కళాశాల వ్యవస్థాపకులు శంకర్‌రెడ్డి తెలిపారు.

ఎస్ఆర్ జూనియర్ కళాశాలలో..

ఇంటర్‌లో శ్రీనివాసపురంలోని ఎస్ఆర్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. సీనియర్ ఇంటర్ బైపీసీలో ఎం.రాజేష్ 984, ఎంపీసీలో టి.యశ్వంత్‌రెడ్డి 982, జూనియర్ ఇంటర్ ఎంపీసీలో భానుతేజ 463, బైపీసీలో ఎం.వేణిశ్రీ 430 మార్కులు సాధించినట్లు కళాశాల జోనల్ ఇన్‌చార్జ్ ఎ.రమేష్ తెలిపారు.

శశి కళాశాలలో..

ఇంటర్ ప్రథమ సంవత్సర పరీక్షా ఫలితాల్లో శశి విద్యాసంస్థల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని విద్యాసంస్థల చైర్మన్ బూరుగుపల్లి రవికుమార్ తెలిపారు. ఎంపీసీలో ఎస్.అభిషేక్ 464, టీఎస్ఎన్.రవితేజ 463, ఐ.యశ్వంత్‌కుమార్ 461, జీ.కేశవచౌదరి 460 మార్కులు సాధించారని, వీరితో పాటు అత్యధిక మంది ఉత్తీర్ణత సాధించినట్లు పేర్కొన్నారు.

విశ్వసాయిలో..

ఇంటర్ పరీక్ష ఫలితాల్లో తిరుపతిలోని విశ్వసాయి జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీలో టి.అనూష 458, కె.రోష్మితరెడ్డి, టి.మహేష్‌ఫణి భూషణ్ 457, జూనియర్ బైపీసీలో వి.భాస్విత 432, వి.జ్యోత్స్న, ఎ.ప్రశాంత్, ఐ.గాయత్రిదేవి 431, ఎంఈసీలో టి.విష్ణు 485, ఈ.రమ్య 461 మార్కులు సాధించారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీలో డిజి.రోహిత్, జి.రమ్యకృష్ణ, కె.జోషిత 972 మార్కులు, బైపీసీలో ఎస్.తేజస్విని 961, సి.చందనరెడ్డి, ఎం.ధార్మికరెడ్డి 957, సి.శిరీష 950 మార్కులు సాధించారు. వారిని ప్రిన్సిపాల్ జితేంద్ర అభినందించారు.

గీతంలో..

ఇంటర్‌లో తిరుపతిలోని గీతం కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు కళాశాల చైర్మన్ తమ్మినేని వెంకటేశ్వర్లు తెలిపారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీలో సి.ఆశ్రిత 466, ఈ.రాహుల్‌రెడ్డి 464, పి.భవ్యశ్రీ 462, వి.మోక్షజ్ఞ, ఎం.హరిత 461, పి.ఉమాపతి, పీటీ.సహస్ర 460 మార్కులు, జూనియర్ ఇంటర్ బైపీసీలో పి.సహస్ర, కె.సుజితమేరీ, డి.దేవదర్శిని 426, ఎస్.లాలిత్య 425 మార్కులు సాధించారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీలో ఎం.సుప్రజ 984, ఆర్.నేహ 976, బైపీసీలో డి.లిఖిత 978, పి.సంయుక్త 977 మార్కులు సాధించారు. వీరిని చైర్మన్, అధ్యాపకులు అభినందించారు.

ఎస్వీ డిఫెన్స్ అకాడమీలో..

తిరుపతి రూరల్: ఇంటర్‌లో తాటితోపులోని ఎస్వీ డిఫెన్స్ అకాడమీ విద్యార్థులు అత్యధిక మార్కులతో విజయదుందుభి మోగించినట్లు అకాడమీ చైర్మన్ శేషారెడ్డి తెలిపారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీలో రామ్‌చరణ్ 470 మార్కులకు 462, అజయ్‌కుమార్ 461, సీనియర్ ఇంటర్ ఎంపీసీలో విశ్వనాథరెడ్డి 978, పవన్‌రెడ్డి 977, విజయభాస్కర్‌రెడ్డి 976, మల్లికార్జున 974, వినోద్ 974, సాహిత్యరెడ్డి 969 మార్కులు సాధించినట్లు తెలిపారు.



విద్యార్థులతో ఎస్ఆర్ కళాశాల అధ్యాపకులు



విద్యార్థులతో విశ్వసాయి కళాశాల అధ్యాపకులు

పాకాల విద్యార్థుల విజయకేతనం



దేవీ అనుష్క, మానస, హర్షిత, చందుప్రియ

పాకాల: స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారని ప్రిన్సిపాల్ కె.బేబీశ్వర్‌రెడ్డి తెలిపారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీలో ఎస్ దేవీఅనుష్క 979, బీ అండ్ ఆర్ఎంలో ఎన్.మానస 961, సీఈసీలో ఎస్.హర్షిత 959, బైపీసీలో జి.చందుప్రియ 958 మార్కులు సాధించారని తెలిపారు. జూనియర్ ఇంటర్ సీఈసీలో ఎస్ కల్పనాబాయి 472, ఏ.మౌనిక 447, పి.రమ్య 434, డి.లావణ్య 429, బైపీసీలో ఎం.ప్రవళ్లిక 398 మార్కులు సాధించారని తెలిపారు.